సూర్య
18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 24 అక్టోబర్ 2024 పేజీలు 8



## అంతర్జాతీయ ఓపెన్ చెస్ విజేతను అభినందించిన మంత్రి

**విజయవాడ, అక్టోబర్ 23 మేజర్ న్యూస్ :** థాయిలాండ్ లో ఈనెల జరిగిన పట్టాయ శ్రీరాచా ఓపెన్ చెస్ చాంపియన్షిప్ షిప్-2024 ను, విజయవాడకు చెందిన గ్రాండ్ మాస్టర్ ముసునూరి రోహిత్ లలిత్ బాబ విన్నర్ ట్రోఫీ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా విజయవాడ క్యాంపు కార్యాలయంలో క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. లలితను మంత్రి అభినందించి ప్రోత్సహించారు.

### భూసమస్యల అర్జీలను

# సకాలంలో పరిష్కరించాలి






### కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గ్రామాల్లో సబ్ డివిజన్స్, మ్యుటేషన్స్ వంటి భూసమస్యలపై వస్తున్న అర్జీలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్లో రెవెన్యూ అధికారుల సమావేశం నిర్వహించి మీకోసం అర్జీలు, నీటి తీరువ పన్ను వసూళ్లు, ఇసుక సరఫరా తదితర రెవిన్యూ అంశాలపై డివిజనులు, మండలాల వారిగా సమీక్షించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం అర్జీలపై కలెక్టర్ సమీక్షిస్తూ మీకోసంలో వస్తున్న అర్జీలలో రెవెన్యూకు సంబంధించినవి ఎక్కువగా ఉంటున్నాయని, ముఖ్యంగా భూముల రీ సర్వే సమస్యలు, మ్యూటేషన్స్, సబ్ డివిజన్స్ వంటి భూసమస్యలు ఎక్కువగా ఉంటున్నాయన్నారు. రీ సర్వే జరగని గ్రామాల్లో భూముల సబ్ డివిజన్స్ ఎక్కువగా ఉన్న గ్రామాలను గుర్తించి, వివాదాలు లేని సబ్ డివిజన్ సమస్యలను పరిష్కరిస్తే రాబోయే వివాదాలను నివారించవచ్చునని, ఈ దిశగా రెవెన్యూ అధికారులు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రెవిన్యూ మంత్రి కార్యాలయాల నుండి మిగతా 2లో

### పారదర్శక పాలనే

## ప్రభుత్వం లక్ష్యం

### ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు అక్టోబర్ 23 మేజర్ న్యూస్ :** ప్రజలకు పారదర్శక పాలన అందించడమే తమ ప్రభుత్వం ముందున్న లక్ష్యం అని పామరు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు మండలంలోని పెదమద్దాలి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నిధులతో మిగతా 2లో...



## కేంద్రం పునరాలోచించాలి

- లేనిపక్షంలో ఎన్ఆర్సీ తరహా పోరాటం తప్పదు
- నూతన బిల్లుతో వక్ఫ్ ఆస్తులకు రక్షణ కరువు
- వక్ఫ్ ఆస్తులు సున్ని జమాత్ కు చెందినవి మాత్రమే
- ముస్లింల పక్షపాతి, ముఖ్యమంత్రి చంద్రబాబు బిల్లును వ్యతిరేకించాలి
- రాష్ట్ర ఆహలే సున్నతుల్ జమాత్

**జి.కొండూరు, మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీ కేంద్ర ప్రభుత్వం త్వరలో పార్లమెంట్లో ప్రవేశపెట్టబోయే వక్ఫ్ బోర్డు బిల్లుపై పునరాలోచించాలని, లేనిపక్షంలో దేశంలో మరోసారి ఎన్ఆర్సీ స్థాయి పోరాటం తప్పదని ఆంధ్రప్రదేశ్ అహలె సున్నతుల్ జమాత్ పెద్దలు హెచ్చరించారు. వక్ఫ్ బోర్డ్ బిల్లును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ముస్లిం సమాజాలు నిరసన తెలుపుతున్నాయి. అందులో భాగంగా రాష్ట్ర అహలే సున్నతుల్ జమాత్ ఆధ్వర్యంలో కొండపల్లి హజరత్ సయ్యద్ మిగతా 2లో...



## రక్త దానం చేయండి ప్రాణ దాతలు కండి

### కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గుడివాడ వెలమ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రక్తదాన కార్యక్రమానికి మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## కేంద్రం పునరాలోచించాలి

షాబుఖారి ఆస్థానాలో బుధవారం సున్ని కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ కు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సున్ని జమాత్ కు చెందిన ముస్లిం మత పెద్దలు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోయే బిల్లును అందరూ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా దేశంలో ముస్లింలు నిరసనలు తెలుపుతున్నారని, ముఖ్యంగా బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రులు బిల్లును వ్యతిరేకిస్తే తప్పకుండా పార్లమెంట్‌లో బిల్లు వీగిపోతుందన్నారు. అందుకోసం బీహార్, ఆంధ్రప్రదేశ్‌లో ముస్లింలు ఆయా ముఖ్యమంత్రుల పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముస్లింల పక్షపాతిగా పేరుపొందారని, తప్పకుండా ఆయన ముస్లింల వ్యతిరేక చర్యలకు మద్దతు తెలపరని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి సమస్యలను వివరిస్తామని, తప్పకుండా తమకు అండగా ఉంటారని నమ్మకం ఉందని తెలిపారు. ప్రపంచం ముస్లిం జనాభాలో అత్యధిక శాతం గల సున్ని జమాత్ కు మాత్రమే వక్ఫ్ బోర్డు పై పూర్తి అధికారం ఉందని, నూతనంగా వచ్చే బిల్లుతో వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం అయ్యేందుకు అవకాశం ఉందన్నారు. ఇప్పటికే ఎన్నో వక్ఫ్ ఆస్తులు ఇతరుల చేతుల్లోకి వెళ్లి అన్యాక్రాంతం అయ్యాయని, ముస్లిం సమాజానికి ఎలాంటి ఉపయోగం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రైల్వే ఆస్తుల తర్వాత ఆ స్థాయి ఆస్తులు ఉన్న వక్ఫ్ బోర్డు ముస్లింల అభ్యున్నతికి నోచుకోకపోవడం శోచనీయమన్నారు. వక్ఫ్ పోస్ట్ అనేది దర్గా, పంజాలకు, సంబంధించిన ఆస్తి అని వాటిపై నమ్మకం లేని ఇతర ముస్లిం తెగలకు వాటిపై అధికారులు ఇస్తే ఉపయోగం లేదన్నారు. రాష్ట్రంలో కూడా ఎన్నో వక్ఫ్ బోర్డు అసలు అన్యాక్రాంతం అయ్యాయని, వాటిపై కూడా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి వెనక్కి తగ్గాలని లేనిపక్షంలో దేశంలో ఉన్న ప్రతి ముస్లిం తన కుటుంబంతో కలిసి రోడ్డు మీదకు వచ్చి నిరసన తెలిపేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ కి చెందిన ముఫ్తీ సుల్తాన్ రాజా, అజ్మీర్ నుంచి విచ్చేసిన సూఫీ అజ్మీరే సాజిద్ హుస్సేన్, జంషెడ్ పూర్ టాటా కు చెందిన ముఫ్తీ సలాహుద్దీన్, షాహిద్ రజా, బిలాల్ నాసిక్, రాష్ట్ర ఆలేస్ సున్నతులు జమాత్ కన్వీనర్ గౌహర్ ఆలం, అహలే సున్నతుల్ జమాత్ బోర్డు కో కన్వీనర్, ముస్లిం పర్సనల్ లా బోర్డు రాష్ట్ర అధ్యక్షులు అల్తాఫ్ రజా, ముక్తి సమివుజమా, నయీమ్ అక్తర్, అప్సర్జమా, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ముస్లిం మతగురువులు ముతవల్లీలు పాల్గొన్నారు.

### మద్యం సేవించి ఆటోలు నడపొద్దు

**సీఐ ట్రాఫిక్ బాలమురళి కృష్ణ**



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉన్న కనక దుర్గమ్మ వారధి సర్కిల్‌లోని ఆటో డ్రైవర్స్ యూనియన్‌కి బుధవారం ట్రాఫిక్ సీఐ బాలమురళి కృష్ణ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆటో డ్రైవర్స్ పాటించవలసిన నియమాలు నిబంధనలు, మద్యం తాగి బండి నడిపితే వచ్చే ప్రమాదాలు గురించి ఆటో డ్రైవర్స్‌కి వివరించారు. నిత్యం రద్దీగా ఉండే వారధి సర్కిల్‌లో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఆటోలను నిలపాలని, నిబంధనలు అతిక్రమించకుండా వ్యవహరించాలని ఆటో డ్రైవర్లకు సీఐ తెలిపారు.



(మొదటిపేజీ తరువాయి)

ముఖ్య అతిధిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు కృష్ణా జిల్లాలో ఈ నెల 21 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు నిర్వహిస్తున్న పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బుధవారం పోలీసుశాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో గుడివాడ వన్ టౌన్ పిఎస్ పరిధిలోని వెలమ ఫంక్షన్ హాల్ నిర్వహించిన

# భూసమస్యల అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)



వచ్చే అర్జీలు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. రెవిన్యూ సేవలకు సంబంధించిన సమస్యలు, సర్వే సంబంధిత సమస్యలపై వచ్చే పిటిషన్స్ ఆయా సేవల విభాగానికి పంపాలని కలెక్టర్ సూచించారు. సరైన ఎండార్స్మెంట్ ఇస్తే రీఓపెన్కు అవకాశం ఉండదని,, ఎండార్స్మెంట్ పిటిషనర్ కు తప్పనిసరిగా సర్వ్ చేయాల్సి ఉంటుందని, తాసిల్దార్లు ఇచ్చిన ఎండార్స్మెంట్లు సరిగా వున్నాయా లేదా ర్యాండంగా చెక్ చేయాలని ఆర్డీవోలకు సూచించారు. తాసిల్దార్లకు గతంలో సూచించిన విధంగా గ్రామాల వారి గ్రీవెన్స్ ప్రొఫైల్ తయారు చేయకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రెవెన్యూ సదస్సుల తేదీ ప్రభుత్వం ఆకస్మికంగా ప్రకటించవచ్చని, ఇకనైనా ఆయా గ్రామాల్లో ఆయా ప్రాంతాలలో ఎక్కువగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి, ప్రొఫైల్ తయారు చేయాలని, ఇది రెవెన్యూ సదస్సుల నిర్వహణ సులభం చేస్తుందన్నారు. నీటి తీరువ పన్ను వసూల్లు మండల వారి కలెక్టర్ సమీక్షించారు. కోట్లాది రూపాయల పెండింగ్ వున్నందున, వీఆర్వో లతో మాట్లాడి వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. కొత్త అనధికార లేఔట్స్ ఒక్కటి కూడా రాకూడదని, ముఖ్యంగా రాష్ట్ర జాతీయ రహదారుల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షించాలన్నారు. ఇసుక రీచ్ లలో జెసిబి, ప్రొక్లైన్ లాంటి యంత్రాలతో తవ్వకాలు జరపరాదని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. అనధికార ఇసుక స్టాక్ యార్డ్ లు ఎక్కడా పెట్టకుండా తొలిదశలోనే నియంత్రించాలని, ఇదివరకే ఏమైనా ఉంటే వెంటనే తొలగించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫోటో ఓటర్ల జాబితాప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం జరగాలన్నారు. జిల్లాలో ఎవరైనా అంగన్వాడిలు బిఎల్వోలుగా ఉంటే, వారి స్థానంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను నియమించాలని, బిఎల్వోలుగా నూరు శాతం గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణ - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానానికి జిల్లాలో పట్టభద్రులైన వారిని ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ముఖ్యంగా గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది అందరూ పట్టబద్రులు కావున, వీరిని తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం గడువు దాటినవి పెండెన్సీ జీరో అయిందని, అది అలాగే కొనసాగించాలని,, రీఓపెన్ తగ్గించాలని సూచించారు. మ్యుటేషన్స్ సరిగా చేయకపోవడంతో తాసిల్దార్లను తీవ్రంగా హెచ్చరించారు. ఇకపై ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షిస్తామన్నారు. డి ఆర్ వో కే చంద్రశేఖరరావు మాట్లాడుతూ జిల్లాలో మీకోసంలో వచ్చే అర్జీలలో పెండింగ్ సింహభాగం, గడువు దాటిన అర్జీలలో సింహభాగం రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాబట్టి సీసీఎల్ఏ వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించి సమీక్షిస్తున్నారని, కావున వీటిపై దృష్టి సారించాలన్నారు. పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, కె ఆర్ ఆర్ సి ప్రత్యేక ఉప కలెక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కార్యాలయాల నుండి అందే పిటిషన్స్ జిల్లా కలెక్టర్ వారి ఎండార్స్మెంటుతో ముగించాల్సి ఉన్నందున, గడువు దాటే వరకు ఆగకుండా, మూడు రోజులు ముందుగానే కలెక్టర్ వారి కార్యాలయానికి పంపాలని అన్నారు సమావేశంలో గుడివాడ, ఉయ్యూరు, మచిలీపట్నం ఆర్డీవోలు బాలసుబ్రమణ్యం, షారోన్, కే. స్వాతి, కలెక్టరేట్ ఏవో, తాసిల్దార్లు పాల్గొన్నారు.

# పారదర్శక పాలనే ప్రభుత్వం లక్ష్యం





(మొదటిపేజీ తరువాయి)

చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణానికి బుధవారం ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామాలలో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తమ కూటమి ప్రభుత్వం వచ్చిన 130 రోజుల్లోనే గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ గ్రామంలోనే 53.50 లక్షల రూపాయలు తో రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సంక్రాంతి నాటికి ఈ రోడ్లను పూర్తి చేస్తామని, అనంతరం తిరిగి మార్చిలో మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అవినీతే పాలనగా సాగిందని, ప్రస్తుత కాలంలో అన్ని పారదర్శకంగా జరుగుతున్నాయన్నారు. బాధ్యతతో కూడిన తమ ప్రభుత్వం మంచి ప్రభుత్వమని పేర్కొంటూ ప్రజల కనీస అవసరాలు తీర్చడమే తన లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు. ప్రజలలో నమ్మకం కలిగించే విధంగా పరిపాలన సాగుతుందని అన్నారు. గతంలో ఇసుక మాఫియా అంత అధికార పార్టీ చేతిలో ఉండేదని ప్రస్తుతం తమ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించడంతో నియోజకవర్గ పరిధిలోని ఐదు రేవులలో మూడు ఇసుక రేవులు ఆ పార్టీ వారికి దక్కాయన్నారు. అలాగే మద్యం దుకాణాలు కూడా 60 శాతం ఆ పార్టీ వారే దక్కించుకున్నారని, కేవలం తమ పార్టీ వారికి 10 శాతం మాత్రమే వచ్చాయన్నారు. పారదర్శకత కు ఇది నిదర్శమని ఆయన పేర్కొన్నారు. ప్రజలు కూడా గమనించి రానున్న కాలంలో తమకు పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో ప్రజలు ఐకమత్యంగా ఉంటూ మంజూరు అవుతున్న నిధులతో అభివృద్ధి పనులను చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, ఎం డి ఓ కే. జ్యోతి, పంచాయతీరాజ్ ఏఈ రామారావు, ఈ ఓ ఆర్ డి కిషోర్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ కెవిఆర్ సురేష్, గ్రామ సర్పంచ్ బందెల మెర్సీ శాంతకుమారి, ఎంపిటిసి సభ్యురాలు కాకొల్లు రాజ్యలక్ష్మి లతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లిపర ప్రభాకర్, జె ఏసురత్నం, అడుసుమిల్లి శ్రీనివాసరావు, రిటైర్డ్ ఎయిర్ఫోర్స్ రిటైర్డ్ ఉద్యోగి వీరమాచినేని వెంకటేశ్వరరావు లతో పాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే కుమార్ రాజా సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడంతోపాటు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

## రక్తదానం చేయండి - ప్రాణ దాతలు కండి

రక్తదాన కార్యక్రమానికి కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు, రక్షణకు, శాంతియుత వాతావరణానికి ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలకు గుర్తుగా ఈ నెల 21 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఈ రోజు గుడివాడ పోలీస్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినననీయమని, రక్తదానంతో ప్రాణదానం చేసినట్లేనని, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, గర్భిణీలకు ప్రసవం సమయంలో, ఇతర అనారోగ్య పరిస్థితుల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులను, రక్తహీనత కారణంగా ఇబ్బందులకు గురువుతున్న ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని, వారికి రక్తాన్ని అందించాలనే లక్ష్యంతో రక్తదానశిబిరాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పని చేసే పోలీస్ సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేసారు. రక్తదానం చేసిన పోలీసు సిబ్బందికి ఎస్పీ జ్యూస్, బిస్కెట్లను అందజేసారు. రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన పోలీసు సిబ్బందిని, ప్రజలను ఎస్పీ అభినందించారు.



# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే తాతయ్య




**జగ్గయ్యపేట, అక్టోబర్ 23 మేజర్ న్యూస్ :** ఉచిత ఇసుక విధానం అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి భవన నిర్మాణ కార్మికులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పాలాభిషేకం చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జగ్గయ్యపేట పట్టణంలో భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మికులు ఆనందం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ఇసుక కొరత ఏర్పరిచి భవన నిర్మాణ కార్మికులకు పనులు లేకుండా చేసిందని అన్నారు. ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే భవన నిర్మాణ కార్మికులకు ఏర్పాటుచేసిన సంక్షేమ బోర్డులు కూడా మూసివేసి అనేక సంక్షేమ పథకాలను భవన నిర్మాణ కార్మికులకు అందకుండా చేసిందన్నారు. ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టగానే చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక పంపిణీ మొదలుపెట్టగానే భవన నిర్మాణ కార్మికులలో ఆనందోత్సాహాలు మొదలయ్యాయని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం స్టాక్ పాయింట్‌లు పెట్టి ప్రజలందరికీ ఇసుకను అందుబాటులో ఉంచుతుందన్నారు.

ప్రభుత్వం కొలువుదీరి నెల రోజుల్లోనే మెగా డీఎస్సీ, వృద్ధాప్య పెన్షన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,వృత్తి నైపుణ్య స్కీం ఏర్పాటు, అన్నా క్యాంటీన్లు పునరుద్ధరించడం, ఉచిత ఇసుక స్కీమును ప్రవేశపెట్టడం చంద్రబాబు ప్రభుత్వానికే ఈ ఘనత దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని వంద రోజుల్లోనే నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వర రావు, గింజుపల్లి వెంకట్రావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నేలకంతం ప్రసాద్, ఉపాధ్యక్షులు కర్ల జోజి, బత్తుల బుజ్జి, యూనియన్ సభ్యులు సాకి వెంకటేశ్వర్లు, నేలకంతం నరసింహారావు, బత్తుల వెంకటేశ్వర్లు, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గత ఎమ్మెల్సీ ఎన్నికల గ్రాడ్యుయేట్ ఓటరు జాబితా చెల్లుబాటు కాదని, ఇప్పుడు ఓటు నమోదు చేయించుకున్న వారికే వచ్చే పట్టభద్రుల ఎన్నికలలో ఓటు వేసే అర్హత ఉంటుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. గొర్రెపాటి గోపీ చంద్ మాట్లాడుతూ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వినియోగించిన ఓటరు జాబితాలు ప్రస్తుతం చెల్లుబాటు కావు అన్నారు, వచ్చేనెల 6వ తేదీలోపు ఓటు హక్కు నమోదు చేయించుకున్న వారికే వచ్చే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసే అర్హత ఉంటుంది అని, సదరు విషయాన్ని పట్టభద్రులు అందరూ గ్రహించాలన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అర్హులైన వారందరినీ ఓటర్ నమోదుగా చేర్పించుట కొరకు ఆన్లైన్ ఏర్పాటు చేశాం అన్నారు. ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికకు విద్యావంతుడు, అందరికీ అందుబాటులో ఉండే కూటమి ఉమ్మడి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేయనున్నారని ఆయన్ను గెలిపించుకునే బాధ్యత మన కూటమి నాయకులు, కార్యకర్తలపై ఉందని, కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు వివరాలను తెలియజేస్తూ, గ్రాడ్యుయేట్స్ అందరికీ వారి వారి ఇళ్ల వద్దకు మన కూటమి నాయ కులు, కార్యకర్తలు వెళ్లి కరపత్రాలు ఇచ్చి గ్రాడ్యుయేట్స్ ఓటు పై అవగాహన కల్పిస్తూ ఓటు ఆన్లైన్ చేయించాలని గొర్రెపాటి గోపీచంద్ కూటమి నాయకులను, కార్యకర్తలను కోరారు. గ్రాడ్యుయేట్స్ ఓటు నమోదు కొరకు పార్టీపరంగా ఆన్లైన్ కూడా చేయించడం జరుగుతోందని, కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రాడ్యుయేట్స్ ఓటు పై విస్తృత ప్రచారం చేసి గ్రాడ్యుయేట్స్ అందరిని ఓటర్లుగా చేర్పించాలి అని కోరారు. గ్రాడ్యుయేట్స్ అందరూ ఓటరుగా నమోదు చేసుకుని విద్యావంతుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి సిద్ధం కావాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నగర ప్రధాన కార్యదర్శి, పిప్పళ్ళ వెంకట కాంతారావు, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి.వి. ఫణి కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, పామర్తి లక్ష్మణ్, సుంకర నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం






**కంచికచర్ల అక్టోబర్ 23 మేజర్ న్యూస్ :** ప్రతి గ్రామపంచాయతీలో చెత్త సంపద కేంద్రాల ను పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు డీపీఓ పి. లావణ్య కుమారి సూచించారు. నందిగామ డివిజన్ ఏడు మండలాల గ్రామ పంచాయితీ గ్రేడ్ వన్ నుండి గ్రేడ్ ఫైవ్ కార్యదర్శుల తో బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ చెత్త సంపద కేంద్రాలను పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీల వారీగా ఇంటి పన్నుల వసూళ్లను ఆరా తీశారు. వసూళ్లు తగ్గిన పంచాయతీ కార్యదర్శులను మందలించారు. వాటర్ ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్ ఎలా జరుగుతుంది అడిగి తెలుసుకున్నారు. గుర్తించబడిన చెత్త కుప్పలను తీస్తున్నారా లేదా శానిటేషన్ పూర్తిస్థాయిలో నిర్వహించాలని పేర్కొన్నారు. 25- 26 సంవత్సరానికి గాను ఇంటి పన్నుల డిమాండ్లు సిద్ధం చేసి పన్నులు వసూలు మొదలు పెట్టాలి అన్నారు. బీసీలకు సంబంధించి విశ్వ కర్మ చేతివృత్తుల పరికరాలకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ముందుగా పరిటాల సంపద కేంద్రాన్ని డిపిఓ అధికారులతో సందర్శించారు. ఈ కార్యక్రమంలో డి. ఎల్. పి. ఓ ఎం. ప్రసాద్, కంచికిచర్ల ఈ ఓ ఆర్ డి శ్రీనివాస్, కార్యదర్శి బ్రహ్మం, మిగిలిన మండలాలు ఈ వో ఆర్ డి లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.






## టాటా మోటార్స్ వాణిజ్య వాహనాల కోసం కస్టమర్ కేర్ మహోత్సవ్

**విజయవాడ మేజర్ న్యూస్ :** వాణిజ్య వాహన వినియోగదారుల కోసం సమగ్ర కస్టమర్ ఎంగేజ్‌మెంట్ ప్రోగ్రామ్ అయిన కస్టమర్ కేర్ మహోత్సవ్ 2024ను ప్రారంభించినట్లు టాటా మోటార్స్ ప్రకటించింది. ఈ కార్యక్రమం డిసెంబర్ 24 వరకు నిర్వహించబడనుంది. ప్రత్యేకమైన, విలువను పెంచే ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా 2500కి పైగా అధీకృత సర్వీస్ అవుట్ లెట్‌లలో నిర్వహించబడనుంది. ఫ్లీట్ ఓనర్లు, డ్రైవర్‌లను కలిసి వారితో సంభాషించేందుకు, వారి అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఇది వీలు కల్పిస్తుంది. ఈ మహోత్సవ్ ద్వారా కస్టమర్లు శిక్షణ పొందిన సాంకేతిక నిపుణులచే సంపూర్ణమైన వాహన తనిఖీలు చేయించుకోవచ్చు. విలువ ఆధారిత సేవలను పొందవచ్చు. ఇంకా మరెన్నో ప్రయోజనాలను పొందవచ్చు. అంతేగాకుండా డ్రైవర్లు సంస్థ సంపూర్ణ సేవా 2.0 కార్యక్రమం కింద తగిన ఆఫర్‌లతో పాటు సురక్షిత, ఇంధన సమర్థవంత డ్రైవింగ్ పద్ధతులపై విస్తృత శిక్షణ పొందుతారు.

## టొయోటా నుంచి రూమియన్ లిమిటెడ్ ఫెస్టివల్ ఎడిషన్




**గుంటూరు మేజర్ న్యూస్ :** కార్ల కొనుగోలుదారుల కోసం ఈ పండుగ సీజన్‌ను ప్రత్యేకంగా మలుస్తూ టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం), టొయోటా రూమియన్ ఫెస్టివ్ ఎడిషన్‌ను పరిచయం చేసింది. ప్రత్యేకమైన టొయోటా జెన్యూన్ యాక్సెసరీ ప్యాకేజీలను కలిగి ఉన్న ఈ లిమిటెడ్ ఎడిషన్ సీజన్‌ను చక్కగా, ఆకర్షణీయమైన శైలిలో జరుపుకోవడానికి సరైన మొబిలిటీ ఎంపికగా నిలుస్తుంది. రూమియన్ యొక్క ఈ పండుగ ఎడిషన్, అన్ని గ్రేడ్‌లలో అందుబాటులో ఉంది. కస్టమర్‌లు ప్రీమియం అనుభవాన్ని ఆస్వాదిస్తున్నారని నిర్ధారిస్తూ రూ. 20,608 విలువైన డీలర్ ఫిట్టేడ్ టిజిఎ ప్యాకేజీతో వస్తుంది. టొయోటా రూమియన్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ బుకింగ్‌లు ఇప్పుడు అన్ని టొయోటా డీలర్‌షిప్‌లలో, ఆన్‌లైన్‌లో తెరవబడ్డాయి.

## అమ్మవారి దేవస్థానంలో పూజ సామాగ్రి బహిరంగ వేలం

**నందిగామ, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** మండలం అంబర్పేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గురువారం అమ్మవారికి భక్తులు సమర్పించబడిన చీరలు జాకెట్ ముక్కలు, కొబ్బరికాయలు పూజా సామాగ్రి నిమ్మకాయలు అమ్ముకునే హక్కు కు టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో గెల్లి హరి గోపీనాథ్ బాబు తెలిపారు. దేవాదాయ శాఖ నిబంధన కనుగుణంగా ఉదయం 11 గంటలకు జరిగే వేలంపాటలో ఆసక్తిగలవారు పాల్గొనవచ్చునని ఈవో తెలిపారు.

## బిక్కిన వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం అన్న క్యాంటీన్



**నందిగామ, అక్టోబర్ 23, మేజర్ న్యూస్:** పట్టణం లోని రైతు బజార్‌లో గల అన్న క్యాంటీన్‌లో బిక్కిన వెంకటే శ్వరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా అన్న క్యాంటీన్ నిర్వహించారు. కోర్ 8 మిత్ర బృందం వెంకటేశ్వర జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు మిత్రబృందం, కోర్ 8 మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# దాములూరు కూడలి రహదారి అభివృద్ధి చేయాలని ఎంపీకి వినతి



**నందిగామ, అక్టోబర్ 23, మేజర్ న్యూస్:** తెలుగు ఉభయ రాష్ట్రాల్లో దక్షిణ కాశీగా పేరుగాంచిన దాములూరు-కూడలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి, చెన్నకేశవ స్వామి దేవాలయం, అనుసంధానంగా ఉన్న రాజరాజేశ్వరి దేవి దేవాలయాలు ఎంతో ప్రాముఖ్యత గలవి, దాములూరు కూడలి వెళ్లే రహదారి ఆగస్టు,సెప్టెంబర్ నెలలో భారీ వరదలకు పూర్తిగా రెండు కిలోమీటర్ల మేర ధ్వంసం అయ్యి నాలుగు చోట్ల భారీగా గండ్లు పడ్డాయి, ఈ రోడ్డు మార్గంగా వీరులపాడు మండలం తెలంగాణ రాష్ట్రాల పలు గ్రామాలకు రాకపోకలు సాగిస్తుంటారు, పూర్తిగా ధ్వంసమైన ఆర్ అండ్ బి రోడ్డును నందిగామ జగ్గయ్యపేట ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య శ్రీరామ్ రాజగోపాల్ పరిశీలించి యుద్ధ ప్రాతిపదిగిన రోడ్డు పనులు చేపట్టాలనిఆర్ అండ్ బి అధికారులు సూచించారు ఆర్ అండ్ బి అధికారులు పరిశీలించి నెలలు గడుస్తున్నా శాంక్షన్ ఆర్డర్ ఇవ్వటంలో ఉన్నతాధికారులు జాప్యం చేస్తున్నారు, కార్తీక మాసంలో సంగమేశ్వర స్వామి దేవాలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు, ఆలయంలో నిత్య పూజ ధూపదేప నైవేద్యాలకు అర్చకులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపద్యంలో కొద్దిరోజుల కిందట తొర్రగుడిపాడు సర్పంచ్ చెరుకూరు హైమారావు సొంత నిధులతో ఏర్పాటు చేసిన ప్రోక్ క్లీనర్..తో ఏర్పాటుచేసిన రోడ్డు కొద్ది రోజుల కిందట వర్షానికి చిత్తడిగా మారింది రైతులు పొలాలకు వెళ్లాలన్న పలు గ్రామాల ప్రజలురాకపోకలు సాగించాలని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, ఈ రోడ్డుపై వాహన చోదకులు ప్రయాణం చేయాలంటే భయాందోళనకు గురవుతున్నారు. నరకానికి నకళ్ళుగా మారిన ఈ రహదారి పై ప్రయాణం చేయాలంటే నానా అవస్థలు పడుతున్నారు. యుద్ధ ప్రాతిపదికన దాములూరు కూడలి రహదారి అభివృద్ధికి సాంక్షన్ ఆర్డర్ చేయటంలో చొరవ చూపాలని ఎంపీ కేసినేని శివనాథ్ ను మాజీ ఎంపీపీ మన్నే కళావతి, తొర్ర గుడిపాడు సర్పంచి చెరుకూరి హైమారావు, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు చల్లా తులసి రావు, దామలూరుమాజీ సర్పంచ్. లగడపాటి శ్రీనివాసరావు. నువ్వు కలిసి పరిస్థితిని వివరించి వినతిపత్రం అందజేశారు.మంగళగిరి ప్రజా పరిష్కార వేదికలో మాజీ మంత్రి నెట్టెం రఘురాం, మంత్రి సంధ్యారాణి కి ఏటి పట్టుటిడిపి నాయకులు దాములూరు కూడలి రోడ్డు అభివృద్ధి చేయాలని వినతి పత్రం అందజేశారు.

# ఉన్నతమైన ఆశయాలతో ఉన్నత స్థానాలకు చేరాలి

### రక్షణ మంత్రిత్వ శాఖ మాజీ డిప్యూటీ డైరెక్టర్ ఎం.బాలలత

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఉన్నతమైన ఆశయాలు, ఆలోచనలతో ఉన్నత స్థానాలకు ఎదగాలని రక్షణశాఖ మాజీ డిప్యూటీ డైరెక్టర్ ఎం. బాలలత పేర్కొన్నారు. చల్లపల్లి చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో శ్రీవివేకానంద డిగ్రీ కళాశాల, విజయ జూనియర్ కళాశాలల డైరెక్టర్ యార్లగడ్డ శివప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ లక్ష్యాల సాధన అనే అంశంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న బాలలత మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సాహసంతో పోరాడి లక్ష్యం సాధించాలన్నారు. సాధారణ స్థితి నుంచీ ఐఏఎస్, ఐపీఎస్ స్థాయికి ఎదిగిన వారి జీవితగాథలు వివరించి వారి నుంచీ స్ఫూర్తి పొందాలని తెలిపారు. చిన్ననాడు టీకా వికటించి రెండు కాళ్లు కోల్పోయినప్పటికీ తాను ఉన్నతస్థాయికి ఎదిగిన తీరు వివరించి స్ఫూర్తి కలిగించారు. దినపత్రికల ద్వారా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ అంశాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. సమయాన్ని ప్రణాళికతో వినియోగించుకుంటూ కఠోర శ్రమతో పురోగమించి ఉన్నత శిఖరాలు అందుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్ను విద్యా అనుబంధ అంశాలు, లక్ష్యసాధనకు దోహదం చేసే






విషయాలు తెలుసుకునేందుకు వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, బాలలతను ఘనంగా సత్కరించారు. విజయ జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి ప్రసంగించారు. కళాశాలల ప్రిన్సిపాల్స్ పి. రమేష్బాబు, అబ్దుల్ రహీం, అధ్యాపకులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# గురుకుల పాఠశాలల ఆద్యుడు ఎస్ఆర్.శంకరన్

### ప్రభుత్వ పరీక్షల సంచాలకులు దేవానంద రెడ్డి




**జి.కొండూరు మేజర్ న్యూస్ :** సాంఘిక సంక్షేమగురుకుల పాఠశాలల రూపకర్త పీపుల్స్ ఆఫీసర్ ఎస్ ఆర్ శంకరన్ అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల సంచాలకులు డి దేవానంద రెడ్డి అన్నా డెమొక్రటిక్ పిఆర్టియు జి కొండూరు వారి ఆధ్వర్యంలో కుంటముక్కల బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వారి చిత్రపటానికి జ్యోతి వెలిగించి పూలమాలలు వేసి మాట్లాడుతూ గురుకుల పాఠశాలల స్థాపనకు ఎనలేని కృషి చేశారని దాని ఫలితంగానే నేడు ఇన్ని వేలమంది గురుకుల పాఠశాలలో విద్యనుభ్యసిస్తున్నారని అన్నారు. కనుక ఐఏఎస్ అధికారి అయిన ఎస్సార్ శంకరన్ జయంతిని చేసుకోవడం ఎంతో సముచితమని తెలియజేశారు విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని కథల రూపంలో విద్యార్థులకు వివరించారు అనంతరం డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీను మాట్లాడుతూ సేవాదళ్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులలో చైతన్యవంతులు చేయటం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని తెలియజేసే ఐదవ తరగతి నుంచి ఇంటర్ వరకు ప్రతిభ చూపిన 24 మంది విద్యార్థులకు ఎస్సార్ శంకరన్ పేరుమీద సర్టిఫికెట్ మెడల్స్ గిఫ్టులు అందించారు. విద్యావేత్త కొల్లి నాగేశ్వరరావు రాష్ట్ర ఎంఈఓల సంఘం అధ్యక్షుడు ఆదురి వెంకటరత్నం నీలిమాదేవి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అబ్రహం లింకన్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నాగరాజు శంకరన్ జీవిత చరిత్ర సాంఘిక సంక్షేమ పాఠశాలల అభివృద్ధి గురించి విద్యార్థులకు వివరించారు అనంతరం డెమోక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీను తన జన్మదిన సందర్భంగా కేకును కత్తిరించారు ఆయనకు దేవానంద రెడ్డి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జి కొండూరు మండల అధ్యక్ష కార్యదర్శులు పూర్ణచంద్రరావు దేవిద్రాజు మైలవరం అధ్యక్ష కార్యదర్శులు కోటేశ్వరరావు రామకృష్ణ, జిల్లా మహిళా కార్యదర్శి లక్ష్మికాంతం నాయకులు కిరణ్, సేవాదళ్ శ్రీను రేఖ, వరద శ్రీను, ప్రసాదరావు, నాంచారమ్మ డెమొక్రటిక్ పిఆర్టియు కార్యకర్తలు గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్రప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ మచిలీపట్నం వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. రాజమండ్రి గౌతమి నేత్రలయం ఆప్టొమెట్రిస్ట్ రాజేష్ 24మందికి కంటి పరీక్షలు నిర్వహించి తగు సూచనలిచ్చారు. నలుగిరికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. వారికి రాజమండ్రిలో శస్త్ర చికిత్స నిర్వహిస్తామన్నారు. ప్రతి నెల రెండవ, నాల్గవ బుధవారాలలో నేత్ర పరీక్షలు జరుగుతాయని జిల్లా అధ్యక్షులు కారుమూరి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, ట్రెజరర్ శంకర రావు, జాయింట్ సెక్రెటరీ బికె దుర్గారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ యం సత్యనారాయణ, సయ్యద్ పీర్, గౌతమి నేత్రాలయం పిఆర్వో గోపి పాల్గొన్నారు.

## రీ సర్వేపై నిర్వహిస్తున్న గ్రామసభలను రైతులు సద్వినియోగ పరుచుకోవాలి



రెడ్డిగూడెం మేజర్ న్యూస్ : మండలంలో జరిగిన మూడో విడత జరిగిన రి సర్వే పై నిర్వహిస్తున్న గ్రామ సభలలో గ్రామసభల ను రైతులు సద్వినియోపరుచుకోవాలని తిరువూరు ఆర్డీవో మాధురి అన్నారు. మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో బుధవారం జరిగిన గ్రామసభలో తిరువూరు ఆర్డీవో మాధురి పాల్గొన్నారు. రీ సర్వేలో జరిగిన దొర్లిన తప్పులపై గ్రామ సభలో అర్జీ పెట్టుకున్న రైతులకు సత్వరమే సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ గ్రామ సభలో 28 అర్జీలు రైతుల వద్ద నుండి వచ్చినట్లు తహసిల్దార్ జె. సుశీల దేవి తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి పుల్లయ్య, మండల సర్వేలు మురళి. వీఆర్వో విజయ్ కుమార్, గ్రామ టిడిపి నాయకులు,ఏరువ గోపి రెడ్డి, మాదాల సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు అనుక్షణం అన్నదండగా లంక లితిష్



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో మైలవరం పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు చేసుకుంటూ, మాటలతోనే కాదు, ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆపన్న హస్తంగా ముఖ్యంగా దళితుల పట్ల అనుక్షణం వారికీ అన్నదండగా ఉంటున్న తెలుగు యువత అధ్యక్షుడు.మైలవరం పెద హరిజనవాడలో చెన్న బత్తిన భాగ్యమ్మ బుధవారం ఉదయం మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న వెంటనే తెలుగు యువత అధ్యక్షుడు లంక లితిష్ స్పందించి వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు రూ.5000లు వారి కుటుంబానికి అందజేసి, తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి అన్నివేళలా భరోసాగా ఉంటుందని తెలియజేశారుఈ కార్యక్రమంలో దూరు బాలకృష్ణ,నూతక్కి సతీష్, నందేటి భార్గవ్, ప్రేమ్ సాగర్,సగ్గుర్తి బాబురావు,తమ్ముంద్రు ఎలిజారు, పత్తిపాటి రాంబాబు, బుద్దె యోహాను తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధి ఎన్డీఏ కూటమి యొక్క ప్రధాన లక్ష్యం



## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట పట్టణంలోని తాతయ్య గ నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని 4 మండలాలకు రూ. 17 కోట్ల రూపాయలు నిధులు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైనట్లు తెలిపారు. నాలుగు మండలాల్లో 40 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, 10 కిలోమీటర్లు డ్రైన్ ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జనవరి కల్లా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా ఈనెల 26 నుంచి తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు ముఖ్యంగా సహజ మరణానికి కూడా 5 లక్షలు వర్తించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వం నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టబధ్రులు ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను ఎన్డీఏ కూటమి అభ్యర్థిని ప్రకటించినట్లు తెలిపారు. గ్రాడ్యుయేట్ లందరూ తమ ఓటును నమోదు చేసుకొని ఆయన గెలుపు కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే నీటి సంఘాల ఎన్నికలు జరగబోతున్నట్లు తెలిపారు. త్వరలోనే సొసైటీ ఎన్నికలు కూడా ఉన్నట్లు చెప్పారు. 2014 నుంచి 2019 వరకు అప్పటి తె.దే.పా గవర్నమెంట్లో గ్రామాల అభివృద్ధి పూర్తి స్థాయిలో జరిగినట్లు తెలిపారు. అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించినట్లు తెలిపారు. కావున మరల ఎన్డీఏ కూటమిలో అభివృద్ధి బాటల పెద్ద పీట వేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కట్టా వెంకట నరసింహారావు, వడ్లమూడి రాంబాబు, యానాల గోపీచంద్, కానూరి కిషోర్, పొట్టపొంగు బాబురావు, చిట్టూరి సుభాష్, నటుకుల బాబురావు, కూటమీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## సీపీని మర్యాదపూర్వకంగా కలిసిన కమాండెంట్ టి.ఆనంద బాబు, డి.సి.పి. ఎస్.వి.డి.ప్రసాద్

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సాధారణ బదిలీల నేపథ్యంలో విజయనగరం పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న టి. ఆనంద బాబుని ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనరేట్ హోంగార్డ్స్ కమాండెంట్ గా బదిలీ చేశారు. అదేవిధంగా కృష్ణా జిల్లా ఏ.ఆర్లో అడిషనల్ ఎస్.పి.గా విధులు నిర్వహిస్తున్న ఎస్.వి.డి.ప్రసాద్, అడిషనల్ ఎస్.పి. నుండి ఎస్.పి. (నాన్ క్యాడర్) గా పదోన్నతిపై ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనరేట్లో సి.ఎస్.డబ్ల్యు డి.సి.పి.గా బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం టి. ఆనందబాబు, ఎస్.వి.డి.ప్రసాద్ వారి కార్యాలయాలలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు.

## చెవుటూరులో ముమ్మరంగా పారిశుధ్య పనులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని చెవుటూరు గ్రామంలో మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు బుధవారం చెవుటూరు గ్రామంలో వీధి కాలువల పూడికతీత పనులు చేయించారు. పారిశుధ్య కార్మికుల చేత పారిశుధ్య పనులు చేయించారు. వీధి కాలువలు శుభ్రం చేయడంతో పాటు గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి ఆదాం,గ్రామ పార్టీ సెక్రటరీ చట్టు రవి, పిన్నిబోయిన శ్రీనివాసరావు,తెదేపా నాయకులు గొల్లపూడి వెంకటనారాయణ, షేక్ రహ్మతుల్లా, కోలా స్వామి, దున్నా వీరయ్య, రామిశెట్టి నారాయణ, లింగాల చింతయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఓట్ల దరఖాస్తులు స్వీకరిస్తున్న మధర్ తెరెసా ప్రతినిధులు

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** త్వరలో జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపధ్యంలో కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటు నమోదు కార్యక్రమంలో భాగంగా చల్లపల్లిలోని ప్రవేటు విద్యాసంస్థల నుంచీ 200 దరఖాస్తులు అందాయి. జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు మోర్ల శివకు బుధవారం పలు పాఠశాలల ప్రతినిధులు దరఖాస్తులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, షేక్ నబీఘోరి, నేతలు బావిశెట్టి కనకదుర్గ, మేడికొండ రవిబాబు, వాకా మారుతి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సౌమ్య



**నందిగామ, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కాకాని నగర్ ఎమ్మెల్యే కార్యాలయంలో 22 బాధిత కుటుంబాలు రూ. 13 లక్షల పైచిలుకు ముఖ్యమంత్రి ఆర్థిక సహాయం చేశారు. లబ్ధిదారులకు చెక్కులు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అందించారు. మెరుగైన వైద్యం కోసం లంక మనీష,అమౌంట్ 67787,పెంట్యాల విదినేష్ అమౌంట్ 52600,. కర్ల రామారావు అమౌంట్ 25160 అంకం వెంకటేశ్వరరావు అమౌంట్ 31843, పుప్పాల మోహన సాయ,అమౌంట్ 24500, కష్టాల సతిష్ అమౌంట్ 74258,ప్రజాపతి విక్రమ్ కుమార్,అమౌంట్ 20000, జెట్టి లక్ష్మి అమౌంట్ 151742,. షేక్ నానాబి అమౌంట్ 37292,. గుగుగులోతు పనాయక్ అమౌంట్ 45524,. మింగ అనసూయమ్మ అమౌంట్ 30000, ఉప్పెల్లి శ్రీనివాసరావు అమౌంట్ 25166,. గంగదాసు శ్రీనివాసరెడ్డి అమౌంట్ 10878,. సయ్యద్ మస్తాన్ బి అమౌంట్ 70000ఆరుదర్పు శ్రీహర, అమౌంట్ 20000,రామినేని రజిని అమౌంట్ 3000, బొజ్జ శ్రావణి అమౌంట్ 3000 మాధుకూరి బాబు అమౌంట్ 7330,. ఉలవలపూడి పాపమ్మ,అమౌంట్ 20000మర్రిపల్లి నరేంద్ర రావుఅమౌంట్ 34883,కోట ఉదయశ్రీ,అమౌంట్ 3720, నంద్రు హనీష్ అమౌంట్ 24200 లకు అందజేశారు. సీఎం సహాయనిధి నుంచి మంజూరయ్యా యి. దీనికి సంబంధించిన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం నందిగామ పట్టణంలోని తన కార్యాలయంలో ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలో ఉన్న మీటింగ్ హాల్లో రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగర అభివృద్ధి కోసం విజయవాడ నగరపాలక సంస్థ వారు వరద ప్రభావితం కాని ప్రాంతాలలో గల ఖాళీ స్థలాల, ఆస్తి, ఇతర పన్నుల అంశాలపై చర్చించారు నూతన భవనాలు, ఫ్లోర్లు, ఏమేమి ఉన్నాయో రెవెన్యూ అధికారులు పర్యటించి ఎప్పటికప్పుడు చూసుకోవాలని అన్నారు. నీటి పన్ను అంశంపై రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ సామ్రాజ్యం, అసిస్టెంట్ కమిషనర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వాడటం వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన





**కోడూరు, మేజర్ న్యూస్ :** సమాజాన్ని పట్టిపీడిస్తున్న గంజాయి, మత్తు పదార్థాల వాడకం, సైబర్ క్రైమ్, వాహనాల అతివేగం వంటి అసాంఘిక కార్యకలాపాల పట్ల నేటి యువతకు అవగాహన కల్పించేందుకు పాలకాయ తిప్ప కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కోడూరు స్వతంత్రపురం హై స్కూల్లో కోడూరు శ్రీ కోట రాఘవయ్య విద్యాసంస్థలలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాజం పట్ల యువత యొక్క బాధ్యత సమాజంలో మెలగవలసిన తీరు తదితర అంశాలను గురించి విద్యార్థులకు యువతకు వివరించారు. మత్తు పదార్థాల వాడటం వలన కలిగే దుష్ప్రభావాలు దుష్పరిమానాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాలకాయ తిప్ప కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ సిఐ సురేష్ రెడ్డి, ఎస్సైలు జిలాని, ఉజ్వల్, రైటర్ రహమాన్ జానీ పోలీస్ స్టేషన్ సిబ్బంది జిల్లా పరిషత్ హై స్కూల్, స్వతంత్ర పురం, హెడ్మాస్టర్ ఏవీ రమణ, ఉపాధ్యాయులు., కోడూరు శ్రీ కోట రాఘవయ్య విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ అనిల్ కుమార్, జగన్, కరుణ, లెక్చరర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నోముల రఘు ఒక రాజకీయ బ్లాక్ మెయిలర్



కేవలం రాజకీయ గుర్తింపు కోసమే చౌక బారు తప్పుడు ఆరోపణలు

వ్యక్తిగత స్వలాభం కోసమే పిటిషన్లు, ఫిర్యాదులు.. అనేకమందితో విబేధాలు

ప్రచారం కోసమే సామినేని ఉదయభాను దాడి చేయించారనే ఆరోపణలపై ఖండన

వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** పట్టణంలో డివిఆర్ నగర్‌లో ఆకుల శ్రీకాంత్ (బాజీ) కార్యాలయంలో పట్టణ మున్సిపల్ వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, జనసేన నాయకులు ఆకుల శ్రీకాంత్(బాజీ), మైనారిటీ నాయకులు షేక్ సత్తార్, కాశీ కిశోర్, కాటగాని నరసింహారావు, మున్సిపల్ కొ ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వారు నిన్న నోముల రఘు అనే వ్యక్తి మీద ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను దాడి చేయించరాన్న ఆరోపణలను వారందరూ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు మాట్లాడుతూ నోముల రఘు అనే వ్యక్తి ఎంతోమంది మీద పిటిషన్లు పెట్టి వారిని బ్లాక్ మెయిల్ చేయడమే అతని ప్రవృత్తి, గతంలో కూడా ఇలానే చాలా మంది వ్యక్తులను బిజేపి పార్టీలో ఉండి స్వంత పార్టీ వారిని సైతం బెదిరించాడని, ఈలాంటి వారిపై దాడి చేయవలసిన ఉదయభాను కి కానీ ఆయన అనుచరులకు గాని అవసరంలేదని, ఈలాంటి బ్లాక్ మెయిలర్ మీద ఎవరో వ్యక్తి గత గోడవలతో కానీ, అతని బ్లాక్ మెయిల్ బాధితులలో ఎవరైనా దాడి చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. గతంలో మున్సిపల్ పరిధిలోని అనధికార లే-అవుట్ ల గురించి ఫిర్యాదు చేసి సంభందిత రియల్ ఎస్టేట్ వారిని బ్లాక్ మెయిల్ చేశారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో అక్రమ బియ్యం, ఇసుక తరలింపులపై సామినేని ఉదయభాను నియోజకవర్గంలోని కొంత మందితో పై అధికారులకు ఫిర్యాదులు చేయించారని, సరిహద్దు గ్రామాలలో సీసీ కెమెరాలతో పటిష్ట నిఘాతో చెక్ పోస్టులు ఏర్పాటు చేయంచాలని కోరారని, అప్పటి నుండి నోముల రఘు ఇటువంటి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తెరలేపరని, వెనుక ఉండి నడిపే వారి రాజీకియానికి బలి కావొద్దని హితవు పలికారు. అనంతరం ఆకుల శ్రీకాంత్(బాజీ మాట్లాడుతూ సామినేని ఉదయభాను మీద గత ఐదు ఏళ్లలో సోషల్ మీడియా వేదికగా తప్పుడు ఆరోపణలతో పోస్టులు పెట్టినప్పుడు నీ మీద దాడి జరగలేదు, ఆయన జనసేన పార్టీలో చేరుతున్నప్పటి నుండి నీతో పాటుగా ఎంతో మంది సోషల్ మీడియాలో ఉదయభాను కి వ్యతిరేకంగా పోస్టులు పెట్టినా, కేవలం మీ మీద చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మీడియా ముఖంగా తెలియజేశారు తప్ప, భౌతిక దాడులు చేయమని ఎవరినీ ప్రోత్సహించలేదని, అలాంటి వ్యక్తి జనసేన పార్టీలో చేరి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన తరవాత ఈలాంటి చౌకబారు రాజకీయాలు మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. బిజేపి పార్టీలో ఉంటూనే ఎటువంటి పొత్తు లేకపోయినా భార్యతో టిడిపి పార్టీ తరుపున కౌన్సిలర్ పోటీ చేయించావు, ఇక్కడే అర్ధం అవుతుంది తమరి వ్యక్తిత్వం ఎలాంటిదో అని, పార్టీతో సంబంధం లేదని చెప్తూనే,ఇప్పటికీ దేశంలోని అన్ని చోట్ల బిజేపి నాయకుడిని అని చెప్పుకు తిరుగుతున్నావని, చాలా కాలంగా ఎటువంటి సంపాదన లేకపోయినా అద్దె ఇంట్లో ఉండి కుటుంబాన్ని ఎలా నడిపిస్తున్నావో ? కేవలం ఎదుటివారిని బ్లాక్ మెయిల్ చేసి అదే సంపాదనతో బ్రతుకుతున్నావని ప్రశ్నించారు. షేక్ సత్తార్ మాట్లాడుతూ సామినేని ఉదయభాను మీద చేస్తున్నఈ ఆరోపణలు దుర్బిద్ధితో కేవలం ఎవరో వ్యక్తి గత మెప్పుకోసమే చేస్తున్నావని, నీ వెనుక ఎవరు ఉండి నడిపిస్తున్నారో నియోజకవర్గం ప్రజలకు మొత్తం తెలుసని. సామినేని ఉదయభాను వ్యాపారం ట్రాన్స్ పోర్ట్ గత ముప్పై ఏళ్ల బట్టి ఎంతో నిబద్ధతతో నడుపుతున్నారని, ఈ విషయం నియోజకవర్గం మొత్తం తెలుసు. నువ్వు ఇచ్చిన కంప్లయింట్ డిపార్ట్మెంట్ వారు చూసుకుంటారని, నీ మీద దాడి చేయిస్తే వారికి వచ్చే లాభం ఏమిటి ? నీ లాంటి బ్లాక్ మెయిల్ గాళ్ళు ఎంత మంది ఏమి చేసిన ఉదయభాను ని ఏమి చేయలేరని తెలిపారు. మిగతా నాయకులు మాట్లాడుతు రాజకీయ ఎదుగుదల కోసం ఇలాంటి చౌకబారు ఆరోపణలను మానుకోవాలని, సోషల్ మీడియా వేదికగా ఎన్ని తప్పుడు అసత్యాలు ప్రచారం చేసిన ప్రజలకు అన్ని తెలుసని, ఇప్పటికీ నోముల రఘు మీద చాలా సివిల్ కేసులు, ఫోర్జరీ కేసులు ఉన్నాయి, వారిని పార్టీ పేరు చెప్పుకొని వారిని బయటకు రానివ్వకుండా బెదిరిస్తున్నారని, ఎవరు అధికారంలో ఉంటే ఆ నాయకుల పేర్లు, సోషల్ మీడియాలో ఫోటోలు పెట్టి పబ్బంగడుపుకునే నీ మీద సామినేని ఉదయభాను దాడి చేయంచారనడం హాస్యాస్పదం అని తెలిపారు. ప్రస్తుతానికి చాలా మంది అధికార పార్టీ నాయకుల పేర్లు చెప్పుకుంటూ పబ్బం గడుపుకునే నువ్వు ఇలాంటి చౌక బారు ఆరోపణలు మనుకోపోతే తగిన బుద్ధి చెప్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మద్యం షాపు ఏర్పాటుకు అనుమతి వద్దంటూ వినతి

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** రామానగరంలో హిందూ స్మశానవాటిక ఆవరణలో మద్యం షాపు ఏర్పాటుకు అనుమతులు ఇవ్వద్దంటూ మహిళలు తహసీల్దార్ కార్యాలయంలో డీటీ శ్రీలతకు వినతిపత్రం అందించారు. షాపు ఏర్పాటు చేసే ప్రదేశం యాక్సిడెంట్ జోన్ అనీ, మద్యం షాపు ఏర్పాటుతో ఆ ప్రాంతం మరింత ప్రమాదకరంగా మారుతుందన్నారు. మద్యం షాపు ఏర్పాటుతో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.

## విగ్నేష్‌ను శిక్షించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన



**నందిగామ, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నందిగామ గాంధీ సెంటర్లో కడప జిల్లా బద్వేల్‌లో షేక్ దస్తగిరమ్మ అనే బాలికపై విగ్నేష్ అనే వివాహితుడు ప్రేమ పేరుతో వేధించి అత్యాచారం చేసి కిరోసిన్ పోసి బాలిక మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించి ఫాస్ట్ కోర్టు ద్వారా కేసును నడపాలని బాధిత కుటుంబానికి ఉపాధి కల్పించాలి అని నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది షేక్ ఆజాద్, యరగొర్ల రామారావు, డెంటల్ డాక్టర్ అంజలి, అంగడాల పూర్ణచంద్రరావు, కూరగంటి హనుమంతరావు, వినుకొల్లు నవీన్ బాబు పత్తిపాటి సూర్యం, షేక్ మీరా షేక్ షాబాన్ బాషా, షేక్ అలీ, బాబు షేక్ చిన్న మీరా తదితరులు పాల్గొన్నారు.

## జ్యూట్ బ్యాగ్ పై శిక్షణా కార్యక్రమం



**జగ్గయ్యపేట, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** డాక్టర్. కే.ఎల్. రావు కృషి విజ్ఞాన కేంద్రము గరికపాడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ అచ్యుత్ రాజు ఆధ్వర్యంలో జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ హైదరాబాద్ వారి సౌజన్యంతో జరిగిన నైపుణ్య శిక్షణ కార్యక్రమం ఎకో ఫ్రెండ్లీ సంచుల తయారీలో భాగంగా జ్యూట్ బ్యాగ్ కుట్టే మిషన్లను నవాబుపేట గ్రామంలో శిక్షణ పొందిన షెడ్యూల్ కులాల మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతా వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ సంఘటితంగా ఆదాయం పొందాలని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు సమన్వయకర్త రైతుల మహిళలు, గ్రామీణ యువత కృషి విజ్ఞాన కేంద్రం రైతులకు, మహిళలకు చేస్తున్న వివిధ రకాల పథకాల గురించి వివరించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్. ఆర్. ప్రభావతి,చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి మహిళలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జామా ఆనందరావు, గింజుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంటాడ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు



**పామర్రు అక్టోబర్ 23 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని పమిడిముక్కల మండలం మంటాడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 24వ తేదీ గురువారం హుండీ లెక్కింపు జరుపనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆర్. మాధవిలత తెలిపారు. భక్తులు హుండీలో వేసిన కానుకల లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో ఉదయం 10 గంటల నుండి ప్రారంభమవుతుందన్నారు. ఈ లెక్కింపులో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న భక్తులు సాంప్రదాయ దుస్తులను ధరించి ఆలయానికి విచ్చేసి తమను సంప్రదించాల్సిందిగా ఆమె కోరారు.

## పంచారామాలకు ప్రత్యేక బస్సులు




**గన్నవరం, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** నవంబర్ 2 నుండి ప్రారంభమవుతున్న కార్తీక మాసంలో ప్రతీ ఆదివారం, సోమవారం రోజులలో గన్నవరం డిపో నుండి ఒకే రోజు పంచారామాలు దర్శించడానికి ప్రత్యేక బస్సులు నడుప బడును. ఈ బస్సులు తెల్లవారు ఝామున 03.00 గంటలకు గన్నవరంలో బయలు దేరి అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట లలోని శైవ క్షేత్రాల్లోని పరమేశ్వరుని దర్శించుకొని అదే రోజు రాత్రికి గన్నవరం చేరును. అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కలదు. 2 ం 2 పుష్ బ్యాక్ సీట్లు గల సూపర్ లగ్జరీ బస్ చార్జి రూ 1150 2 ం 2 పుష్ బ్యాక్ సీట్లు గల అల్ట్రా డీలక్స్ బస్ చార్జి రూ. 1080. 35 మంది ప్రయాణికులు ఒకే గ్రామం నుండి ఉన్నయెడల వారిని అదే గ్రామంలో ఎక్కించుకొని మరల వారిని అక్కడనే దించబడును. వివరములకు గన్నవరం డిపో మేనేజర్ 8790996090 అసిస్టెంట్ మేనేజర్ 7382905633 లలో సంప్రదించవలసినదిగా తెలియజేశారు.

## అమ్మవారి హుండీ ఆదాయం రూ.7 లక్షలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డలో కొలువై ఉన్న గ్రామ దేవత లంకమ్మ అమ్మవారి ఆలయంలో హుండీలను బుధవారం లెక్కించారు. మచిలీపట్నం డివిజన్ దేవాలయాల అధికారి శ్రీనివాస్ సమక్షంలో జరిగిన లెక్కింపులో రూ 7,36, 477 రూపాయలు వచ్చినట్లు చెప్పారు ఐదు నెలల 20 రోజులుగాను ఈ మొత్తం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు ఆలయ ఆసాధులు బాలకృష్ణ,పెనుమూడి చంద్రశేఖర్, నాగరాజు, ఎస్ వి ఎల్ విద్యార్థులు ఆలయ సిబ్బంది దామెర్ల ఏడుకొండలు, సామ్రాజ్యం కృష్ణకుమారి, గ్రామ పెద్దలు బండి రాఘవ, కూనపరెడ్డి దుర్గ వెంకట పరశురాం తదితరులు పాల్గొన్నారు

## కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్ర ప్రదేశ్ సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్లు



**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో ఈనెల 17 తారీకు ఉచిత నేత్ర త్ర వైద్య శిబిరంలో వందమందికి కంటి పరీక్షలు చేయగా 23 మందికి కంటి ఆపరేషన్ చేయవలసి వచ్చింది. నేడు విజయవాడ శంకర గ్రూప్ ఆఫ్ ఇన్సిస్టిట్యూషన్స్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో 17 మందికి సమితి సహకారంతో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడం జరిగిందని. మరో 30 మందికి తక్కువ రేట్లకు కళ్ళజోళ్ళు అందజేసినట్లు సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ నవంబర్ రెండవ వారంలో రంగయ్యప్పారావుపేట గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం, నవంబర్ మూడో వారంలో హనుమాన్ జంక్షన్‌లో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర గ్రూప్ ఆఫ్ ఇన్సిస్టిట్యూషన్స్ అండ్ రీసెర్చ్ సెంటర్ పి ఆర్ ఓ మురళి, అనిల్, సమితి సహాయ కార్యదర్శి పొట్లూరి సత్య ఫణింద్ర కుమార్, కార్యవర్గ సభ్యులు పరుచూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై ప్రజల ప్రజల విన్నపం

### త్వరితగతిన వాటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ





**పామర్రు అక్టోబర్ 23 మేజర్ న్యూస్ :** పామర్రు మండలంలోని పెదమద్దాలి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజాకు ఆ గ్రామస్తులు పలు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలపై ఆయన అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. గ్రామంలో ప్రధానంగా అంబేద్కర్ నగర్ కాలనీలో మురుగునీరు చేరి అనారోగ్యాల బారిన పడుతున్నామని, వర్షం కురిసినప్పుడు నీరు బయటకు వెళ్లకపోవడంతో నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించి రానున్న కాలంలో పక్కా డ్రైన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయిస్తానని, ప్రస్తుతం తాత్కాలికంగా కచ్చా డ్రైన్ లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలోని వైష్ణవాలయానికి చెందిన ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయని వీటిపై విచారణ జరిపించాలని పలువురు గ్రామస్తులు కోరారు. దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడి దీనిపై విచారణ చేయిస్తానని కుమార్ రాజా హామీ ఇచ్చారు. గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని దీనివలన ఇళ్లలో నుండి బయటకు వచ్చేందుకు భయపడుతున్నామని,ఇప్పటికే పలువురుపై కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయని మహిళలు ఆయనకు ఫిర్యాదు చేశారు. దీనిపై మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ, అటవీ శాఖ అధికారులతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కుమార్ రాజా సూచించారు ఈ కార్యక్రమంలో ఎండిఓ కె.జ్యోతి, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్ బందెల మెర్సీ శాంత కుమారి, ఎంపిటిసి సభ్యురాలు కాకొల్లు రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జుజ్జూరు రోడ్డుకు మోక్షం ఎప్పుడు

### ఎంపీటీసీ బర్రె ఉదయ్ కిరణ్



**కంచికచర్ల అక్టోబర్ 23 మేజర్ న్యూస్ :** స్థానిక జుజ్జూరు రోడ్డు కు మోక్షం ఎప్పుడు అని కంచికచర్ల ఎంపీటీసీ సభ్యులు బర్రె ఉదయ్ కిరణ్ ప్రశ్నించారు. జుజ్జూరు రోడ్డు నిర్మాణ విషయంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మొసలి కన్నీరు కార్చిన తంగిరాల సౌమ్య,, టిడిపి నాయకులు అధికారం వచ్చిన తర్వాత ఎందుకు మౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలని ఉదయ్ కిరణ్ స్థానిక ఎమ్మెల్యే కి బుధవారం బహిరంగ లేఖను విడుదల చేశారు.గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురికాబడిన జుజ్జూరు రోడ్డు తాము అధికారంలోకి వచ్చిన పిమ్మట యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తామని హామీ ఇచ్చి నేడు ఏమి పట్టనట్లుగా అధికార టిడిపి,మహాకూటమి ప్రభుత్వం గాఢ నిద్రలో ఉన్నాయని వెంటనే మేల్కొని ప్రజల యోగక్షేమాలు పట్టించుకోవాలని పేర్కొన్నారు. నిత్యం ఈ రోడ్లో రెండు రాష్ట్రాల ప్రజలు రోజు కొన్ని వేల మంది పలు రకాల పనులు, ఉద్యోగాలు,వ్యాపారాలు నిమిత్తం రాకపోకలు నిర్వహిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఈ రోడ్డు స్థానిక బస్టాండ్ నుండి భావన థియేటర్ వరకు అస్తవ్యస్తంగా తయారై పెద్ద పెద్ద గోతులు పడి నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. అధికారం వచ్చి వంద రోజులు దాటినప్పటికీ ప్రజా సమస్యలను విస్మరించి ఇసుక మీద, మద్యం సిండికేట్ మీద, లిక్కర్ మీద ఎక్కువ శ్రద్ధ పెట్టినట్లు అర్థమవుతుందన్నారు. ఇకపై ప్రతి సమస్యను నియోజకవర్గ వ్యాప్తంగా బహిరంగ లేఖల ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లటం జరుగుతుందని అట్టి సమస్యలను పరిష్కరించి ప్రజా పాలన రక్షించి వారి పక్క నిలబడాలని ఉదయ్ విజ్ఞప్తి చేశారు.

## కొనకళ్ళను సన్మానించి న టీడీపీ నేతలు.



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావును నియోజవర్గ తెలుగుదేశం నాయకులు బుధవారం సన్మానించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు అంశంపై నియోజకవర్గ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుని తెలుగుదేశం పార్టీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ,రావి రత్నగిరి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు మోర్ల శివ, మేడికొండ విజయ్, ఎస్సీ సెల్ నాయకులు కర్రా సుధాకర్, కుంపటి చిట్టిబాబు, దాసం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల స్వీకరణ గడువు పెంపు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** డిఎస్సీ ఉచిత శిక్షణ కోసం దరఖాస్తుల స్వీకరణ గడువు పొడి గించినట్లు ఎఎస్ డబ్ల్యూ ఓ బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. ప్రభుత్వం రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచి తంగా డీఎస్సీ శిక్షణ అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. దరఖాస్తుల స్వీకరణ గడువు: ఈ నెల 21తో ముగియడంతో ఎక్కువమంది. వినియోగించుకోవాలన్న లక్ష్యంతో ఈ నెల 25వ రకు పొడిగించారన్నారు. జ్ఞానభూమి వెబ్సై ట్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇన్చార్జ్ బాబ్జి డిమాండ్ చేశారు. స్థానిక గోపి కృష్ణ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాబ్జి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నియోజవర్గ స్థాయిలో మండల కమిటీలు, బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలని,ప్రతిపక్ష హోదా మనకు లేకపోయినా కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజల్లోకి వెళ్లి ప్రజల తరఫున పోరాడాలని కార్యకర్తలకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గొల్లు కృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాగిత సుదర్శన్ రావు, ఆది రామ్మోహన్ రావు, బాబురావు, కొండేటి భాస్కరరావు, రాజబాబు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు మొవ్వ విద్యార్థులు ఎంపిక



మొవ్వ (అక్టోబర్ 23) మేజర్ న్యూస్: ఉమ్మడి కృష్ణా జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, 17 బాల బాలికల 68వ జిల్లా స్థాయి కబడ్డీ ఎంపికలు ఈనెల 22వ తేదీన జగ్గయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగాయి. అండర్ 14 బాలల విభాగంలో ఇంగువ ప్రదీప్ కుమార్, అండర్ 17 బాలు విభాగంలో బాలుర విభాగంలో సొంటి యోగేశ్వర్లు అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు మండల కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి శివ కోటేశ్వరరావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 27, 28, 29 తేదీల్లో అన్నమయ్య జిల్లా రాయచోటిలో జరగనున్న అండర్ 17 బాల బాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొన్నట్లు తెలిపారు. అలాగే నవంబర్ 9, 10, 11వ తేదీలలో బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో జరగనున్న 14 అండర్ బాల బాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు విద్య కుటుంబం అభినందించింది.





## ఏఆర్ అడిషనల్ ఎస్పీగా బి. సత్యనారాయణ బాధ్యతలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బుధవారం కృష్ణాజిల్లా నూతన ఏ.ఆర్ అడి షనల్ ఎస్పీగా బి. సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావును జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా కాకినాడ జిల్లా నుండి కృష్ణాజిల్లాకు బదిలీపై వచ్చిన ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీగా బి. సత్యనారాయణ గతంలో ఇదే జిల్లాలో ఏఆర్ అడిషనల్ ఎస్పీగా పని చేసిన అనుభవం ఉన్నది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏఆర్ విభాగంలో సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ నూతన ప్రణాళికలు రూపొందిస్తూ, సిబ్బంది సంక్షేమానికి ప్రధాన భూమికను పోషిస్తూ కృషి చేయాలని తెలిపారు.

## లంకమ్మ గుడిలో పూజా ద్రవ్యాలు అమ్ముకొనుటకు వేలం పాట



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక లంకమ్మ అమ్మవారి ఆలయంలో కొబ్బరికాయలు, పూజ సామాగ్రి అమ్ముకునేందుకు బుధవారం నిర్వహించిన బహిరంగ వేలం పాటలో గత సంవత్సరం కంటే రెండు వేల ఆదాయం పెరిగిందని మచిలీపట్నం దేవాలయాల తనిఖీ అధికారి శ్రీనివాస్ తెలిపారు ఈ పాటలో ఒక్కొక్కరు 25 వేల రూపాయలు చెల్లించి ముగ్గురు పాటలో పాల్గొనగా హెచ్చు పాటదారునిగా ఉప్పాల కనకదుర్గ రెండు లక్షల 90 వేల రూపాయలకు పాటను కైవాసం చేసుకున్నారు.గత సంవత్సరం పాట రెండు లక్షల 88 వేల రూపాయలు కాగా గతం కంటే రెండు వేలు ఆదాయం పెరిగిందని చెప్పారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు దామెర్ల ఏడుకొండలు, ఆలయ ఆసాదులు పాల్గొన్నారు.

## నోముల రఘు అనే వ్యక్తికి భారతీయ జనతా పార్టీకి ఎలాంటి సంబంధం లేదు



**జగ్గయ్యపేట,అక్టోబర్ 23, మేజర్ న్యూస్ :** పట్టణంలో బిజెపి పార్టీ కార్యా లయంలో పట్టణ అధ్యక్షులు గోలి రాఘవేంద్రరావు,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి యాపోగు రాజా ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది. నోముల రఘు అనే వ్యక్తి మీద దాడి జరగటానికి మేము ఖండిస్తున్నాము. ఎవరి మీద దాడి జరిగినా అది ఉపేక్షించేది కాదు అని భారతీయ జనతా పార్టీ ద్వారా తెలియజేస్తున్నాం అని అన్నారు. నోముల రఘు అనే వ్యక్తికి భారతీయ జనతా పార్టీ కి ఎలాంటి సంబంధం లేదు వారు 2021లోనే పార్టీకి సభ్యత్వానికి, పార్టీలో ఉన్న వారి బాధ్యతలకు ఆరోజు ఉన్న బిజెపి జిల్లా అధ్యక్షులకు రాజీనామా సమర్పించారని వారు ఇప్పుడు బిజెపి పార్టీ నాయకులని చెప్పుకోవటం తప్పు అని రఘు అనే వ్యక్తికి భారతీయ జనతా పార్టీతో ఎలాంటి సంబంధం లేదని జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షులు గోలి రాఘవేంద్రరావు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి యాపోగు రాజా తెలియజేశారు.

# గణితం పట్ల పిల్లల్లో భయాన్ని పోగొట్టాలి



## ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి




**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీచైతన్య కృష్ణలంకలో రేస్ అంటే ర్యాపిడ్ యాక్యురేట్ క్యాలు క్లేటింగ్ ఈవెంట్ అనే వినూత్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ నేటికాలంలో పిల్లలకు గణితం పట్ల ఏర్పడిన భయాన్ని పోగొట్టి, విద్యార్థులకు ప్రైమరి దశ నుండి బేసిక్స్ అయిన ఎడిషన్స్, సబ్ట్రాక్షన్, మల్టిప్లికేషన్స్ డివిజన్స్‌లో ప్రావీణ్యం సాధించడానికి ఉపయోగించి, వారిలో ఉత్సాహాన్ని కలిగించేలా శ్రీ చైతన్యలో నిర్వహించే వినూత్న కార్యక్రమం రేస్. రేస్ అంటే పోటీదారుల మధ్య ఉత్కంఠమైన పోటీలో గణితం జోడించి ర్యాపిడ్ యాక్యురేట్, క్యాలుక్లేటింగ్ ఈవెంట్ పరీక్ష నిర్వహించి వేగంగా, కరెక్ట్ చేసి ఎంపికయిన విద్యార్థులను ప్రశంసిస్తూ మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ.జి.యం. యం.మురళి కృష్ణ, ఆర్ఐ జె.రాజేష్‌బాబు, ఇన్‌చార్జులు, ఉపాధ్యాయులు పాల్గొని గణితం ప్రాధాన్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు.

# దొంగతనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** సమాజంలో వివిధ రకాల నేరాలు జరుగుతూ ఉంటాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా, ప్రయాణం చేయు సమయంలో ఏమరపాటుగా ఉండటం వలన జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు క్రైమ్ డి.సి.పి. తిరుమలేశ్వర రెడ్డి పర్యవేక్షణలో క్రైమ్ ఏ.డి.సి.పి. ఎం.రాజారావు ఆధ్వర్యంలో సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్లు వారి సిబ్బందితో కలిసి నగరంలోని ముఖ్య ప్రదేశాలలో, అపార్ట్మెంట్లలోని ప్రజలకు దొంగతనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బుధవారం మాచవరం పోలీస్ స్టేషన్ పరిదిలోని ఎన్.టి.ఆర్. వెటర్నరీ కాలనీ పార్క్‌లో పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి, దొంగతనాలు ఏవిధంగా జరుగుతాయి, నేరాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, పోలీస్ కమీషనర్ ప్రవేశపెట్టిన ఈ పహారా గురించి, డైయల్ 100, 112, ఎల్.హెచ్.ఎమ్.యస్ యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి క్రైమ్. ఏ.డి.సి.పి. ఎం.రాజారావు, ఇన్స్పెక్టర్ ఎస్.వి.వి.లక్ష్మి నారాయణ, వారి సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైమ్. ఏ.డి.సి.పి. ఎం.రాజారావు సమావేశంలోని ప్రజలతో మాట్లాడుతూ ఊరు వెళ్ళే సమయంలో తప్పనిసరిగా లోకల్ పోలీస్ వారికి సమాచారం అందించాలని, ఎల్.హెచ్.ఎమ్.యస్ ను ఉపయోగించుకోవాలని, దీని వలన ఎవరైనా దొంగ ఇంటిలోనికి వస్తే వెంటనే అలారం మోగడం తోపాటు సమీపంలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరి దొంగలను పట్టుకోవచ్చు, దొంగతనం జరగకుండా చూడవచ్చని, మీ దగ్గర ఉన్న విలువైన వస్తువులను లాకర్స్ లలో పెట్టుకోవాలని, పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా ఈ పహారా యాప్ ద్వారా బీటు పోలీస్ వారికీ త్వరితగతిన సూచనలు అందించడానికి ఉపయోగపడుతుందని వివరించారు.

అదేవిధంగా సైబర్ క్రైమ్ నేరాలు ఏవిధంగా జరుగుతాయి, సైబర్ నేరాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, సైబర్ సిటిజన్ యాప్ ద్వారా ఏవిధంగా సైబర్ నేరాలపై అవగాహన కలిగి సైబర్ సిటిజన్‌గా అవ్వాలనే విషయాలపై కూలకుషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్. ఏ.డి.సి.పి. ఎం.రాజారావు, ఇన్స్పెక్టర్ ఎస్.వి.వి.లక్ష్మి నారాయణ, పార్క్ ట్రెజర్ గోపాల కృష్ణ సెక్రటరీ నరసింహారావు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలి




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి ప్రధాన కార్యదర్శి కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మార్పిడీ బాబ్జి, పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. తనకు పిసిసి ప్రధాన కార్యదర్శిగా కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జిగా బాధ్యతలు అప్పజెప్పినందుకు పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి తొలిసారి మచిలీపట్నం విచ్చేశారు. అనంతరం పెడన అవనిగడ్డ పామర్రు నియోజకవర్గాల్లో పర్యటించి రేపు గుడివాడ గన్నవరం పెనమలూరు పర్యటించనున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు సూపర్ సిక్స్ అని చెప్పి డూపర్ సిక్స్ చేశారన్నారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన వైసిపి కూడా గాఢ నిద్రలో ఉందని ఎద్దేవా చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను కాంగ్రెస్ పార్టీ పోషిస్తుందని చెప్పారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కోరారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను పర్యటించిన తర్వాత కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా ఒక ప్రణాళికను రూపొందించి పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డిని త్వరలోనే అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ, పిసిసి ప్రధాన కార్యదర్శి మొవ్వ మోహన్ రావు, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ మతీన్, పిసిసి డెలిగేట్ కోక ఫణి భూషణ్, వెలిసిల సుబ్రహ్మణ్యం, కొడమంచిలి చంద్రశేఖర్, రజియా సుల్తానా చిలుకోటి ప్రసాద్, మట్ట దత్తుడు, సయ్యద్ నూరుద్దీన్, మహమ్మద్ ఆరిఫ్, మహమ్మద్ అయ్యో, నల్లబోలు శామ్యూల్ హైదర్ తదితరులు పాల్గొన్నారు.



## త్వరితగతిన పనులను పూర్తి చేయండి

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 23వ డివిజన్ సూర్యారావుపేటలోన్న కమలా నెహ్రూ విమెన్స్ హాస్టల్, మహిళా శిశు బాల సంక్షేమ సదరం ను పరిశీలించారు. హాస్టల్ వద్ద ప్రహరీ కూలిపోయింది అని తెలిసిన వెంటనే అధికారులను గోడ పునః నిర్మించడానికి కమిషనర్ ఆదేశాలు ఇవ్వగా, బుధవారం ఉదయం అధికారులతో వారి కార్యాచరణను విమెన్స్ హాస్టల్ వద్ద స్వయంగా తానే పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేసి ప్రహరీని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మించేటప్పుడు ట్రాఫిక్కు అంతరాయం లేకుండా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి అని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానర్ జీ వి జీ ఎస్ వి ప్రసాద్, సూపరింటింగ్ ఇంజనీర్ వర్క్స్ పి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ సామ్రాజ్యం, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలకు ఎంపికైన లింగారెడ్డి పాలెం హైస్కూల్ విద్యార్థులు



**కోడూరు, మేజర్ న్యూస్ :** జగ్గయ్య పేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయిలో అండర్ -17 కబడ్డీ విభాగంలో పి. మధుప్రియ (9వ తరగతి )రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయ్యింది. ఈ నెల 27,28,29 తేదీలలో అన్నమయ్య జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటుంది. గుడివాడలో ఎస్ పి ఎస్ మునిసిపల్ హైస్కూల్‌లో ఈ నెల 20న ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయిలో అండర్ -16 ఖో ఖో విభాగంలో బి. దివ్య (9వ తరగతి ), పి. మధు ప్రియ (9వ తరగతి ), పి. లావణ్య (9వ తరగతి), డి. నాంచారమ్మ (9వ తరగతి ), బి. మహేశ్వరి( 10వ తరగతి ) రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయ్యారు. 25 నుండి 27 వరకు చిత్తూరు జిల్లా కాణిపాకంలో జరిగే 43వ జూనియర్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొననట్లు లింగారెడ్డి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.నాగ రత్న కుమారి, క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు బి. పి. ల్. ప్రసాద్ పాఠశాల సిబ్బంది తో కలసి అభినందించారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999